# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 291 | వరంగల్ | మంగళవారం, 23 ఆగస్టు 2026 | పేజీలు : 02


## 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో

# గ్రామ సభలు నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్, జనగామ, పాలకుర్తి వాణి :** ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. మాట్లాడుతూ.. ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు గోపీరాం, కిరణ్ ప్రకాష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి ని సచివాలయంలో రాష్ట్ర మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి స్వాగతం పలికి, విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తయినందుకు అభినందనలు తెలిపారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**రాయపర్తి పీహెచ్‌సీని సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)ను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగే విధంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, పరిశుభ్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రజావాణి లక్ష్యం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, పాలకుర్తి వాణి:** సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ వచ్చిన అర్జీలను పరిశీలిస్తూ ఆర్జీదారుల సమస్యలను పూర్తిగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో 186 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. జఫర్గడ్ మండలం, తీగవరం గ్రామానికి చెందిన వై. రాజు, తను 6 ఎకరాల 21 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయగా, ఆ భూమి రిజిస్ట్రేషన్ జరగకుండా సంఘం సభ్యులు ఆపారని, ఆ భూమి రిజిస్ట్రేషన్ తన పేరు మీదకు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. చిల్పూర్ మండలం, రాజవరం గ్రామానికి చెందిన ఇమ్మడి నర్తకి, తన 2.27 గుంటల భూమిని అమ్ముకునేందుకు తన బావ అడ్డుపడుతున్నారని, ఆ భూమిని అమ్ముకునేందుకు తన బావ నుంచి రక్షణ కల్పించి, న్యాయం చేయాలని విన్నవిస్తూ దరఖాస్తు చేసియున్నారు.




# సీఎంను కలిసిన వరంగల్ ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సీఎం ఎ. రేవంత్‌రెడ్డిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.

# ఆహార భద్రత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పారదర్శకంగా స్మార్ట్ రేషన్ కార్డులనుఅందజేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మెరుగైన సేవలు, పారదర్శకతతో పాటు ప్రభుత్వ పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దవంగర గ్రామ సర్పంచ్ ముద్రసాని పారిజాత సురేష్, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. తహసీల్దార్ సరస్వతి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు మరింత పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మండల అధికారులు ఆర్ఐ నరసింహ నాయక్, రాకేష్, సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, మార్కెట్ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కమ్మగాని రమేష్ గౌడ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డాక్టర్.లక్ష్మి నారాయణ నాయక్‌ను సన్మానించిన తిరుపతి రెడ్డి



**పాలకుర్తి వాణి, జనగామ :** ఇటీవల యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పాలకవర్గ సభ్యులుగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్. లకావత్ లక్ష్మినారాయణ నాయక్ ను వారి గృహం నందు శాలువాతో సత్కరించిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాన్ల తిరుపతి రెడ్డి. వారి వెంట తొర్రూర్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్,మేరుగు మల్లేశం గౌడ్,అనుమాండ్ల నరేందర్ రెడ్డి ఉన్నారు.



## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను తహసీల్దార్ అనిల్ బాబు పంపిణీ చేశారు.కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ అధ్యక్షతన కార్డుల పంపిణీ జరగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని గ్రామాల సర్పంచులు వ్యవసాయ మార్కెట్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు పాల్గొని లబ్ధిదారులకు కార్డును అందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్, సర్పంచ్ దూలం మమత సతీష్ హత్య నాయక్ తండా సర్పంచ్ బొందమ్మ చందులాల్ సహా మార్కెట్ డైరెక్టర్లు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్‌లో సేజ్ విద్యార్థుల ప్రతిభ




**పాలకుర్తి వాణి. జనగా :** హైదరాబాద్‌లోని బి.ఎన్.రెడ్డి నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో జనగామలోని సేజ్ హైస్కూల్ (CBSE) విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఒకే పాఠశాలకు చెందిన 20 మంది క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అండర్10, 12, 14, మరియు 17 విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ వి. రోహన్ రెడ్డి అభినందించారు. ఒకే పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలమాకుల కుమార్ తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ప్రశంసలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జిల్లా స్థాయి విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా నియమితులైన పంజా కల్పన , తన నియామకానికి సహకరించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341